## ఐహెచ్ఆర్సి జిల్లా అధ్యక్షునిగా బానోతు వెంకన్న నియామకం

**శెనార్తి మీడియా, ములుగు ప్రతినిధి:**



మార్చి 4ములుగుజిల్లా అంత ర్జాతీయ మానవ హక్కు ల కమిషన్ అధ్య క్షునిగా బానోత్ వెంకన్న నియా మకం అయ్యారు.ములు గు జిల్లా గోవింద రావు పేట మండలం గాంధీన గర్ గ్రామానికి చెందిన బానోత్ వెంకన్నను జా తీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షు నిగా నియమించినట్లు జాతీయ మానవ హక్కు ల కమిషన్ అధ్యక్షులు షేక్ గౌస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మానవ హక్కులకు ఎటు వంటి భంగం కలగాకుం డా తోడ్పడుతానని, మానవ హక్కుల పరి రక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మ కంతో ఈ గొప్ప అవకాశం కల్పించిన అంతర్జాతీయ మానవ హక్కుల కమి షన్ సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్ గౌస్ కి కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా పూర్తి స్థాయి కమిటీని నియ మించిన తర్వాత మన హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామని వెంకన్న అన్నారు.

## నిరుపేద కుటుంబం దశ దిన కర్మలకు సహాయం



**శనార్తి మీడియా,మంగపేట,**

మంగపేట మండలం రమ ణక్కపేట గ్రామంలో నీరు పేద కుటుంబంకు చెందిన తెల రమణ (45) ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందాగా వారి కుటుం బంను కొమరం సందీప్ పరామర్శించి మార్చి 6 వ తారీకు జరిగే దశ దిన కర్మలకు తన వంతు సహా యంగా 50 కేజీల బియ్యం సహృ దయంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో జాన పట్ల జయరాజు,మం చాల నాగేంద్ర కుమార్, ఓదెల కిషోర్,బాణపల్లి మధు,మొరుమ్ నరసిం హ రావు,రావుల సం దీప్,గుండామల్ల నరసిం హ రావు,బాబు, మణి కంఠ,మహిళాలు రాధ, వెంటక నర్సమ్మ, రాధా, పాల్గొన్నారు.

## ఘనంగా లైన్ మెన్ దినోత్సవం



**శెనార్తి మీడియా, వెంకటాపూర్:**

విద్యుత్ వినియోగదారుల్లో నమ్మకాన్ని పెంచేందుకు, నిరంతరం వినియోగదారులకు విద్యుత్ సిబ్బందిలు అందిస్తున్న సేవలు అత్యుత్తమైనదని సిఈ ఆపరేషన్ రాజ్ చౌహన్ అన్నారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో లైన్ మెన్ దినోత్సవం సందర్భంగా విద్యుత్ సిబ్బందికి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యుత్ సిబ్బందీలు అంకిత భావంతో పనిచేస్తూ వినియోగదారుల ప్రశంసలు పొందాలని, విధి నిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సమ్మర్ యాక్షన్ లో భాగంగా వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలని సూచించారు. అదే విధంగా మన సంస్థను దేశంలోనే అత్యుత్తమ విద్యుత్ పంపిణీ సంస్థగా తీర్చిదిద్దాలనే ఆశయంతో ముందుకు సాగాలని, ఈ లక్ష్యసాధనలో మీ పాత్ర ఎంతో కీలకమని, సంస్థకు మీరు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. అనంతరం వెల్తుర్లపల్లి సబ్ స్టేషన్ లో ఫెయిల్ అయిన పవర్ ట్రాన్స్ఫార్మర్ స్థానంలో నూతన పవర్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఈ సదానందం, ములుగు ఆపరేషన్ ఏడిఈ వేణుగోపాల్, కన్స్ట్రక్షన్ ఏడిఈ సందీప్ పటేల్, ఏఈ రమేష్, ఏఈ బెనర్జీ, సబ్ ఇంజనీర్ సాంబరాజు మరియు సిబ్బందిలు పాల్గొన్నారు.

## మల్క కొమురయ్య గెలుపునకు కృషి చేసిన ఉద్యోగులకు కృతజ్ఞతలు

**శెనార్తి మీడియా, గన్నేరువరం:**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య గెలుపునకు కృషిచేసిన సీపీఎస్ ఉద్యోగులందరికీ సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. గుండ్లపల్లెలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కరీంనగర్ -ఆదిలా బాద్ -నిజామాబాద్ -మెదక్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని సీపీఎష్ ఉద్యోగులంతా ఏకతాటిపై ఉండి గెలుపులో పాలుపంచుకోవడం అభినందనీయమని అన్నారు. కరీంనగర్ నియోజకవర్గ చరిత్రలో మొదటి ప్రాధాన్యత ఓటుతో విజయాన్ని కైవసం చేసుకుని చరిత్రలో నిలిచారని హర్షం వ్యక్తం చేశారు. మల్క కొమురయ్య గెలుపుతో సీపీఎస్ ఉద్యోగులంతా ఆనందంలో మునిగారని అన్నారు. గెలుపులో పాలుపంచుకున్న సీపీఎస్ ఉద్యోగులతో పాటు ఉపాధ్యాయులందరికీ టీసీపీఎస్ఈఏ పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

### నల్లగొండ లక్ష్మీ నృసింహ స్వామి

# బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

• మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**శెనార్తి మీడియా, తిమ్మాపూర్:**

మండలం నల్లగొండ శ్రీ సీతారామ లక్ష్మీ నృసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించాలని మానకొం డూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మంగళవారం ఆయన నల్లగొండ దేవస్థానాన్ని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఆలయ పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు వీలుగా చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల కొంగుబంగారమైన శ్రీ సీతారామ లక్ష్మి నృసింహస్వామి వారి జాతరకు కరీంనగర్ జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాలను నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వస్తుంటారని, ఇక్కడికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల న్నారు.ముఖ్యంగా రథోత్సవం, బండ్లు తిరిగే రోజు ఎలాంటి అపశృతులు దొర్లకుండా ప్రత్యేక చర్యలు తీసుకో వాలన్నారు.వాటర్ ప్లాంట్ ప్రారం భించిన ఎమ్మెల్యే నల్లగొండ దేవస్థానంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ కి చెందిన గొరిటాల సతీష్ వాటర్ ప్లాంట్ ను దేవస్థానానికి బహూ కరించారని, భక్తుల దాహార్తిని తీర్చేందుకు వాటర్ ప్లాంట్ అందజేయడం మహత్కార్యమంటూ ధాత సతీష్ ను ఆయన అభినందిం చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బండారు లక్ష్మణ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, కొత్త తిరుపతిరెడ్డి,గంద్ర శ్రీనివాస్, దేవస్థానం డైరెక్టర్లు గాజుల అంజయ్య,బూత్కూరి శ్రీనివాస్, కందుకూరి లక్ష్మిరాజం, జినుక శ్రీనివాస్, మార్క మొండయ్య, రొడ్డ సాగర్, పూజారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనుల పరిశీలన

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**శెనార్తి మీడియా, వెంకటాపూర్:**



యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి రానున్న రోజులలో విదేశీ పర్యటకులు పెద్ద ఎత్తున రానున్నారని, ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం మండలంలోని పాలంపేట లోని రామప్పలో ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న మే రెండో తేదీన ప్రపంచ సుందరి పోటీలు జరుగుతున్న నేపథ్యంలో పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు హైదరాబాద్ కు రానున్న సందర్భంలో జిల్లాలోని పర్యాటక స్థలాలను పర్యటించే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రసాద్ స్కిం ద్వారా చేపట్టిన పనులను ఏప్రిల్ 20వ తేది లోపు పూర్తి చేయాలని, రామప్ప పరిసర ప్రాంతాన్ని సుందరికరించి గ్రీనరీ పెంచాలని అధికారులకు సూచించారు. కాకతీయ కట్టడాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరీమణులను పర్యాటక ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు. ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిపిఓ దేవ్ రాజ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, పర్యాటక అభివృద్ధి సంస్థ డి ధనరాజ్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్, ఎంపీడీవో రాజు, తహసిల్దార్ గిరిబాబు, ఎంపీఓ, విష్ణువర్ధన్ సైట్ ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్యశాలలో సిబ్బంది లేక రోగులకు ఇబ్బంది



**శేనార్తి మీడియా, గన్నేరువరం:**

గన్నేరువరం మండల కేంద్రంలో ఉన్న ఆయుర్వేదిక్ వైద్యశాలకు ఎప్పుడు చూసినా తాళం వేసే ఉంటుందని దీంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు నాయకులు మంగళవారం ఆయుర్వేద వైద్యశాల ముందు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంగళ వారం మండల కేంద్రంలోని ఆయుర్వేద వైద్యశాలకు మధ్యా హ్నం రెండు గంటలకు సమస్యతో వస్తే ఆయుర్వేద దావకానకు తాళం వేసి ఉందని ఆయుర్వేద వైద్య శాల ముందు సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశాడు. సిబ్బంది సమయపాలన పాటించ డం లేదని, ఆయుర్వేద వైద్యానికి అలవాటు పడిన వృద్ధులు సిబ్బంది లేక ఆయుర్వేద దవాఖాన మూసి ఉండడంతో రోగులు నానా ఇబ్బంది పడాల్సి వస్తుంది అన్నారు. ఆయుర్వేద సిబ్బంది కోసం హాస్పిటల్ ముందు వృద్ధులు నిరీక్షించి తిరిగి వెళ్ళిపోతు న్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమయపాలన పాటించని వైద్య సిబ్బందిపై తగు చర్యలు తీసుకొని ఆయుర్వేద వైద్యశాలకు డాక్టర్ ఇతర సిబ్బందిని సమకూర్చాలని ప్రజలు, నాయకులు కోరుతున్నారు.

# ఎన్నికలు ఏవైనా గెలుపు బీజేపీదే

**శెనార్తి మీడియా, గన్నేరువరం:**

కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమురయ్య గెలుపుపై గన్నేరువరం మండల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ ఆధ్వర్యంలో గుండ్లపల్లి స్టేజీ వద్ద పటాకులు కాల్చి కాల్చారు. మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా నికేశ్ మాట్లాడారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీజేపీ ప్రభంజనం కొనసాగుతున్నదన్నారు. ఎన్నికలు ఏవైనా ప్రజలు బీజేపీకి పట్టం కట్టి, ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని తెలిపారు. తాజాగా వెలువడిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్కా కొమురయ్య గెలుపుతో ప్రజలు బీజేపీ వైపు ఉన్నారని మరోసారి నిరూపితమైందన్నారు. ఇదే ఒరవడి రాబోయే రోజుల్లోనూ కొనసాగుతుందని నికేశ్ ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీజేపీ పార్టీ మెజార్టీ స్థానాల్లో గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



**కరీంనగర్ తరలిన నాయకులు**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్కా కొమురయ్య భారీ మెజారిటీతో గెలుపొందిన నేపథ్యంలో కరీంనగర్ లో నిర్వహించిన విజయోత్సవాలకు ఆ పార్టీ గన్నేరువరం మండలం అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ అధ్యర్యంలో నాయకులు భారీగా తరలివెళ్లారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుంటుక శంకర్, విలాసాగరం రామచంద్రం, రాజిరెడ్డి, కొలుపుల మహేందర్, అనిల్ రెడ్డి, పంబాల రాజశేఖర్, రామచంద్రం, సురేందర్, గాద వెంకన్న, గట్టు కిషన్, చంద్రశేఖర్, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమం



**శెనార్తి మీడియా, ములుగు(ప్రతినిధి):**

జిల్లాలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొదటి సభ్యత్వాన్ని జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్నకు తొలి సభ్యత్వాన్ని నమోదు చేశారు. ప్రతి ఒక్క ట్రైబల్ జర్నలిస్టు యూనియన్ సభ్యత్వం స్వీకరించాలని, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతి ఒక్క సభ్యునికి రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తించే విధంగా కృషి చేస్తున్నామని వెంకట్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మతల్లి బోనాల జాతర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



**శెనార్తి మీడియా, బెజ్జంకి:**

మండల కేంద్రంలో మంగళవారం ఎల్లమ్మతల్లి బోనాల జాతరలో మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్ని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాడ్లాడుతూ ఎల్లమ్మతల్లి ఆశీస్సులు మానకొండూర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్టు చెప్పారు. ఈ బోనాల జాతరలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగెస్ అధ్యక్షుడు ఒగ్గె దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, పార్టీ నాయకులు చెలువేరు శ్రీనివాస్ రెడ్డి, జెల్ల ప్రభాకర్, పులి సంతోష్, లింగాల శ్రీనివాస్, మధు, భైర సంతోష్, ఎ.శ్రీనివాస్ రెడ్డి, బి.రమేశ్, శరత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**శెనార్తి మీడియా, వెంకటాపూర్:**

మండలంలోని నర్సాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఠాకూర్ మంజుల అధ్యక్షతన స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విద్యను బోధించారు. తరగతి గదిలో బోధించే క్రమంలో వారికి ఎదురైన అనుభవాలను అందరితో పంచుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా దేవరాజ్, ఎంఈవో గా అజ్మీర రామకృష్ణ డీఈవో గా ఈశ్వర్ ప్రసాద్, ఉపాధ్యాయులుగా డింగరి ఫణి కిషోర్, శ్రీజ, సిరి హర్షిని, వినయ్, రామ్ చరణ్, ప్రణయ్, శ్రీనివాస్, రిషిక్ బిందు, నవ్య, కీర్తన లు వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాసర లో బీజేపీ సంబరాలు



**శేనార్తి మీడియా, బాసర:**

బాసర మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బాసర మండల అధ్యక్షుడు పుట్నాల సాయినాథ్ పటేల్ఆధ్వర్యంలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్కా కొమురయ్య గెలుపొందడంతో భారతీయ జనతా పార్టీ కి ఓటు వేసిన ప్రతి ఒక్క టీచర్స్ కి నా పాదాభివందనం తెలిపారు.అలాగే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడం కాంగ్రెస్ ను ఖతం చేయడం మజ్లిస్ పార్టీను మాయం చేయడం పక్క జరుగుతుంది. భారతీయ జనతా పార్టీతో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవు దేశం కోసం ధర్మం కోసం పనిచేసే పార్టీ ఉందంటే అది ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ వచ్చే స్థానిక సంస్థల ఎలక్షన్ లో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటిసి స్థానాలు మొత్తం బిజెపి పార్టీ కైవసం చేసుకుంటుంది అని అన్నారు. బాసర మండల కేంద్రంలో కార్యకర్తలు అందరం కలిసి టపాకాయలు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సతీష్ రావు, ముధోల్ మాజీ జెడ్పీటిసి రాజేశ్వర్, సిహెచ్ సాయినాథ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రమేష్, సుభాష్,రాజు మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.